తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం 27 మార్చి 2024 | పేజీలు : 08
Follow :




# ముంచుకొస్తున్న గడువు

## బోడుప్పల్ కార్పొరేషన్‌లో జోరుగా సాగుతున్న ఆస్తిపన్ను వసూళ్లు

### పన్నులు చెల్లించి కార్పొరేషన్ ప్రగతికి సహకరించాలి : కమిషనర్ శైలజ

- బకాయిలు రూ.15.46 కోట్లు..
- మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులిస్తాం
- లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రత్యేక కార్యాచరణ

**బోడుప్పల్, జనంసాక్షి :**
కార్పొరేషన్ అభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషించే ఆస్తిపన్నును వసూలు చేసేందుకు బోడుప్పల్ కార్పొరేషన్ యంత్రాంగం ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటుంది. ఆర్థిక సంవత్సరం ముగింపు తేదీ దగ్గరపడుతుండటంతో ఆస్తిపన్నుల వసూళ్ల కోసం కార్పొరేషన్ సిబ్బంది స్పీడ్ పెంచారు. మున్సిపల్ కమిషనర్ ఏ.శైలజ నేతృత్వంలో మున్సిపల్ రెవిన్యూ విభాగం అధికారులు, సిబ్బంది ఆస్తిపన్ను వసూళ్ల టార్గెట్ను చేరుకునేందుకు కార్పొరేషన్ పరిధిలోని 28 డివిజన్లలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. వివిధ కారణాల వల్ల గత ఆర్థిక సంవత్సరంలో ఆశించిన మేరకు పన్నులు వసూలు కాకపోవడంతో కోట్ల రూపాయల మేరకు పన్ను బకాయిలు పేరుకుపోయాయి. అయితే కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కమిషనర్ శైలజ కార్పొరేషన్ పరిధిలో ఆస్తిపన్ను వసూలుపై ప్రత్యేక దృష్టిని సారించారు. పన్నుల వసూలులో టార్గెట్ను సాధించే క్రమంలో కమిషనర్ శైలజ క్షేత్రస్థాయిలో తాను కూడా పర్యటించి పన్నులు వసూలు చేసే కార్యక్రమంలో పాల్గొంటున్నారు .2024-25 ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగియనుండటంతో పాత బకాయిలతో పాటు,ప్రస్తుత ఆర్థిక సంవ త్సరంలో వసూలు కావాల్సిన పన్నులను కూడా వసూలు చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పన్నుల డిమాండ్ 31 కోట్ల రూపాయలు కాగా, ఆస్తిప న్ను బకాయిలు సుమారు 15.46 కోట్ల రూపాయల మేరకు కార్పొరేషన్‌కు రావాల్సి ఉంది. ఇప్పటివరకు పెండింగ్ బకాయిలతో కలుపుకుని 58శాతం పన్నులను వసూలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అధికారుల ఆదేశాల మేరకు రెవిన్యూ విభాగం అహర్నిశలు పనిచేస్తూ ఆస్తిపన్ను వసూలులో పురోగ తిని సాధించగలిగామని, గత పదిరోజు లుగా ప్రతి రోజు సుమారు 25 లక్షల రూపాయల మేరకు పన్నులను వసూలు చేయగలుగుతున్నామని అధికారులు తెలిపారు. మొండి బకాయిలను వసూలు చేసేందుకు దాదాపు 90శాతం ➤ మిగతా 2లో..

## సహకార సంఘం అభివృద్ధికి రైతులు సహకరించాలి

- సహకార సంఘం చైర్మెన్ తొటిరెడ్డి రాజేందర్ రెడ్డి
- యాచారంలో సహకార సంఘం సర్వ సభ్యసమావేశం


2

## ప్రజలు దాహార్తిని తీర్చడం ఎంతో పుణ్యకార్యం

- బాటసారిలకు తాగునీరు అందుబాటులో ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత
- మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకట్


2

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజా పాలనలో గ్రామ వికాసానికి ప్రత్యేక నిధులు
- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం
- తలకొండపల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ


2

## సహకార సంఘాల ద్వారా గృహ నిర్మాణానికి రుణాలు

- రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సహకార సంఘం బలోపేతానికి కృషి చేయండి
- పిఎసిఎస్ చైర్మన్ బండ విష్ణు వర్ధన్ రెడ్డి

**మోమిన్ పేట మార్చి26( జనం సాక్షి) :**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా గృహ నిర్మాణ రుణాలపై ప్రతిపాదనలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు పంపించామని రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సహకార సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిఎసిఎస్ చైర్మన్ బండ విష్ణు వర్ధన్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం పిఎసిఎస్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా గృహ



నిర్మాణ రుణాలు ఇవ్వడానికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో చర్చలు జరిపారని త్వరలో అమలు జరుగుతుందని ఆయన అన్నారు మోమిన్ పేట సహకార సంఘం లాభాల్లో ఉన్నందున ఏ వన్ గ్రేడ్ వచ్చిందని దీనంతటికీ కారణం సంఘ సభ్యులు సంఘం పరిధిలోని రైతుల సహకారం అని ఆయన అన్నారు సహకార సంఘంలో ఇప్పటివరకు 40 శాతం వరకు రుణమాఫీ జరిగిందని మిగతా రుణమాఫీ అంచేలంచెలుగా జరుగుతుందని ఆయన అన్నారు సహకార సంఘంలో ఎకరాకు పంట రుణాలు లక్ష రూపాయల వరకు ఇస్తున్నామని అదేవిధంగా దివ్యకాలిక రుణాలు కూడా ఐదు లక్షల వరకు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు సహకార సంఘం పరిధిలోని రైతులు పంట రుణాలు దీర్ఘకాలిక రుణాలు బంగారు అభరణాలపై రుణాలు సకాలంలో చెల్లించి సహకార సంఘం బలోపేతానికి సహకారం అందించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ మేనేజర్ నారాయణ రెడ్డి సంఘం డైరెక్టర్లు విద్యాసాగర్ విజయేందర్ రెడ్డి నర్సింహారెడ్డి సామెల్ మాన్య నాయక్ పిఎసిఎస్ శేఖర్ బాలయ్య రవికుమార్ రమేష్ సురేందర్ రెడ్డి మహమూద్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

- సంఘటన చూసి చలించిపోయిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మానయ్యా యాదవ్
- నిస్వార్థ హృదయంతో గురువారం రోడ్డు గుంతలను పూడ్చడం చేశారు


2

## అప్సరా మృతి కేసులో జీవిత ఖైదు

**పూజారి వెంకట సూర్య సాయి కృష్ణకు 10 లక్షల జరిమానా జీవిత ఖైదు విధించిన జిల్లా కోర్టు**


2

# సహకార సంఘం అభివృద్ధికి రైతులు సహకరించాలి

- సహకార సంఘం చైర్మెన్ తొటిరెడ్డి రాజేంధర్ రెడ్డి
- యాచారంలో సహకార సంఘం సర్వ సభ్యసమావేశం

**యాచారం మార్చి 26 (జనం సాక్షి) :** సహకార సంఘం అభివృద్ధికి రైతులందరు సహకరించాలని సహకార సంఘం చైర్మెన్ తొటిరెడ్డి రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం యాచారం మండల కేంద్రంలోని రైతు వేధికలో సహకార సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అయన మఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. సంఘాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుక పోవడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని అన్నారు. రైతులు తీసుకున్న ఋణాలను నకాలంలో తిరిగి చెల్లిస్తే మిగతా రైతులకు ఋణాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రైతు అందరు ఈ విషయాన్ని అర్ధం చేసుకోని సకాలంలో బకాయిలను చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని అన్నారు. మొండి రైతులు తీసుకున్న ఋణాలను తిరిగి చెల్లించక పోవడంతో బకాయిలు పేరుకు పోయి ఇతర రైతులకు ఋణాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ విషయాన్ని అందరు అర్ధం చేసుకోవాలని అన్నారు. అర్హులైన రైతులందరికి కాంగ్రేస్ ప్రభుత్వం రైతు బరోసా ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. చిన్న సన్నకారు రైతులండలికి ఋణాలు ఇచ్చి అదుకుంటున్నామని అన్నారు. రంగారెడ్డి జిల్లాలోనే యాచారం మండలం సహకార సంఘం రుణాల వసూళ్ళలో ముందుందని అన్నారు. ఇప్పటికి వరకు 40 శాతం వసూలు చేశామని అన్నారు. సహకార సంఘం ద్వారా 1850 మందికి వంట ఋణాలు ఇవ్వగా 883 మంది రైతులకు మాత్రమే రైతు బరోసా వచ్చిందన్నారు. మిగతా రైతులకు రాలేదని చెప్పారు. ఈ నెల 31 లోగా వంటి ఋణాలు చెల్లించి అదుకోవాలని అన్నారు. వంటలను పిచికారి చేయడానికి రైతులు ఒప్పుకుంటే డ్రోన్ మిషన్ తెస్తామని అన్నారు. దాని ఖరీదు 12 లక్షల రూపాయలు ఉంటుందని చెప్పారు. ఎకరాకి ఇంత అమౌంట్ రైతులు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. రైతులకు సహకార సంఘంలో ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచతున్నామని అన్నారు. అసైన్ మెంట్ భూములకు సహకార సంఘంలో ఋణాలు ఇవ్వడం కుదురదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు సహకార సంఘం డైరెక్టర్లు మక్కపల్లి స్వరూప శ్రీనివాస్, మద్దెల శశికళ. కంబాలపల్లి మల్లారెడ్డి, అంబోజి లక్ష్మయ్య, ఇబ్రహింపట్నం మార్కేటు కమిటి డైరెక్టర్లు మస్కు నరసింహ, అక్బర్, సహకార నఘం సిఈఒ నాగరాజు రైతులు తదితరులు పాల్గోన్నారు.

# ముంచుకొస్తున్న గడువు

మందికి రెడ్ నోటీసులు జారీ చేశామని వివరించారు. సాధారణ బకాయిలతో పాటు, మొండి బకాయిలు కూడా లక్షల్లో ఉడటంతో వీటిని వసూలు చేసేందుకు కమిషనర్ శైలజ కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. మొండి బకాయిలను ఎలాగైన వసూలు చేయాలనే లక్ష్యంతో రెడ్ నోటీసులు జారీ చేయడంతో పాటు నోటీసులకు స్పందించని వారి ఆస్తులను చట్ట ప్రకారం జప్తు చేసేందుకు కూడా ఏమాత్రం వెనుకాడటం లేదు.

కార్పొరేషన్‌లో ప్రజలకు మౌలిక వసతులను మెరుగుపర్చాలంటే సక్రమంగా ప్రజలు ఆస్తిపన్నులను సకాలంలో చెల్లించాలనే బాధ్యతను ఆస్తి యజమానులకు కమిషనర్ గుర్తు చేస్తున్నారు. నూటికి నూరు శాతం ఆస్తిపన్నులు వసూలు చేసి కార్పొరేషనన్ను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ధ్యేయంతో కమిషనర్ శైలజ తమ సిబ్బంది సహకారంతో ముందుకు వెళుతున్నారు. కార్పొరేషన్లో పని చేస్తున్న అసిస్టెంట్ కమీషనర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు డివిజన్ల వారీగా వంద శాతం వసూళ్ల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహి స్తున్నారు. గతంలో పన్నుల వసూలులో జరిగిన తప్పులను అధిగమించడానికి కమిషనర్ శైలజ పన్నుల వసూలు టార్గెట్ను చేరుకునేందుకు శతవి ధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

**పన్నులు చెల్లించి కార్పొరేషన్ ప్రగతికి సహకరించాలి**

**- కమిషనర్ శైలజ వినతి**

బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి చెందాలంటే కార్పొరేషన్కు ప్రజలు చెల్లించాల్సిన అన్ని రకాలపన్నులను సకాలంలో చెల్లించాలని, ప్రజలు చెల్లిం చిన పన్నులతోనే ప్రజలకు మౌలిక సదు పాయాలను మెరుగుపర్చడం సాధ్యమ వుతుందని కమీషనర్ ఏ.శైలజ పేర్కొన్నారు. ఆస్తిపన్ను బకాయిదారులు పన్నులు వెంటనే చెల్లించకపోతే చట్టప్ర కారం ఆస్తిలను సీజ్ చేస్తామని కమీషనర్ హెచ్చరించారు. ఇప్పటికే రెడ్ నోటీసులు స్వీకరించిన వారంతా వెంటనే పన్ను లను చెల్లించాలని కమీషనర్ సూచించారు. పన్నులు చెల్లించని వారి గృహాల నల్లా కనెక్షన్లు, డ్రైనేజీ కనెక్షన్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన మొండి బకాయి లపై కఠినంగా వ్యవహరిస్తున్నామని పన్నులను వంద శాతం వసూలుచే స్తామని కమీషనర్ స్పష్టం చేశారు. ఆస్తి ఎన్ను చెల్లించడంలో జాప్యం చేయకుండా ప్రజలు సకాలంలో చెల్లించి బోడుప్పల్ కార్పొరేషన్‌అభివృద్ధికి తోడ్పాడాలని కమిషనర్ శైలజ కోరారు.

# ప్రజలు దాహార్తిని తీర్చడం ఎంతో పుణ్యకార్యం

**మోమిన్ పేట మార్చి 26 (జనం సాక్షి) :** ప్రజలు దాహార్తిని తీర్చడం ఎంతో పుణ్య కార్యమని బాటసారిలకు త్రాగునీరు అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో యువత ముందుండాలని మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకట్ పేర్కొన్నారు బుధవారం మోమిన్ పేట మండల పరిధిలోని వెల్ చాల్ గ్రామంలో బి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుండాలని ఆయన సూచించారు బి విజయ్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు చేపడితే గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మోమిన్ పేట ఎస్సై అరవింద్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఆదేశ్ పంచాయతీ కార్యదర్శి వెంకట్ రెడ్డి మండల కాంగ్రెస్ సీనియర్




నాయకుడు బావోళ్ళ విజయ్ కుమార్ రమేష్ సాగర్ సనగారి వెంకట్ రెడ్డి జి రామచందర్ మోహన్ రెడ్డి తౌఫిష్ అహ్మద్ అంబదాస్ ఆర్ చంద్రయ్య హరికృష్ణ ఎస్ కె చాంద్ పాషా అమ్రాది నాగయ్య జి అనంత రాములు జి శ్రీనివాస్ అర్జు న్ మంగలి శ్రీను వివిధ పార్టీల నాయకులు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ సదస్సులో పాల్గొన్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**ఓయూ మార్చి 26 ( జనం సాక్షి ):** మూడు రోజుల ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ను ఓయూలోని భౌతిక శాస్త్ర విభాగం ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు. ఓయూ వీసీ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ జాతీయ సదస్సుకు ఇంటర్నేషనల్ అడ్వాన్స్ రీసెర్చ్ సెంటర్ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ హాజరయ్యారు.



# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజా పాలనలో గ్రామ వికాసానికి ప్రత్యేక నిధులు
- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ,5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం
- తలకొండపల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ


**తలకొండపల్లి మార్చి 26(జనంసాక్షి):** రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాల అమలుతోపాటు గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,తలకొండపల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి అన్నారు.బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కాంగ్రెస్ నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు,పంచాయతీలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు.ప్రజల ప్రతి అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా కృషి చేస్తుందని పేర్కొన్నారు.గ్రామాలలో ప్రజల సౌకర్యార్థం అంతర్గత సీసీ రోడ్లను నాణ్యతతో నిర్మించి,ప్రజలకు సురక్షిత రవాణా మార్గాన్ని అందజేస్తుం దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,సీనియర్ కనాయకులు మైసయ్య,కుమ్మరి ఆంజనేయులు,పెరుమండ్ల సురేష్, మహేష్, జంగయ్య, పవన్, బాబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

**మోమినిపేట మార్చి 26( జనం సాక్షి)** మోమిన్ పేట నుండి వికారాబాద్ వెళ్లే రోడ్డులో కార్తికేయ సమీపంలో రోడ్డు గుంతల మయం కావడంతో సుమారు 10 యాక్సిడెంట్లు కావడంతో ఆరు మంది దుర్మరణం పాలు కావడం వల్ల అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మానయ్య యాదవ్ బుధవారం ఆర్ అండ్ బి ఏఈ సుస్మిత కు రోడ్డు యాక్సిడెంట్ విషయంలను దృష్టికి తీసుకెళ్లి ఈరోజు వెంటనే ప్యాచ్ వర్క్లను పూర్తి చేయాలని చెప్పి తే ఒక గ్యాంగ్ మాన్ ను పంపిన్ చారు.ఈరోజు చేయకపోతే మళ్లీ ఎంతోమంది రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలు అవుతారని సొంత పనులు మానుకొని ఈ పని పూర్తి చేస్తే ఎంతోమందికి ఇలాంటి ప్రమాదాలు మళ్లీ పునరావృత్తం కాకుండా ఉంటాయని దృఢ నిక్షయముతో ప్యాచ్ వర్క్ లను పూర్తి చేయించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సీఐ జి వెంకట్ పరిశీలించి కాంగ్రెస్ నాయకున్ని అభినందించారు .ఇలాంటి నిస్వార్థ నాయకులను ఉంటే సమాజానికి కొంతైనా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పాండు యాదవ్ ఎల్చాల్ గ్రామానికి చెందిన మానేయ యాదవ్ గ్యాంగ్ మెన్ చంటి తదితరులు ఉన్నారు.

# అప్సరా మృతి కేసులో జీవిత ఖైదు

**పూజారి వెంకట సూర్య సాయి కృష్ణకు 10 లక్షల జరిమానా విధించిన జిల్లా కోర్టు**



**శంషాబాద్, మార్చి 26 (జనంసాక్షి) :** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ మృతి పై కేస్ క్రైమ్ నంబర్ 330/2023, U/s 302, 201 ఐపీసీ 5-6-2023 నాడు కేసు నమోదు అయింది. మృతురాలు పేరు కారుగంటి అప్సరా డి/అప్ శ్రీకర్, వయస్సు 30 సం.లు, నివాసము, సరూర్ నగర్, హైదరాబాద్ ఆమెను నిందితుడు అయ్యగారి వెంకట సూర్య సాయి కృష్ణ, తండ్రి. లక్ష్మి నర్సింహా మూర్తి, వయస్సు 36 సం.లు నివాసము రోడ్ నం. 15, వేంకటేశ్వర కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్ అతను అప్సరా అనే మహిళను ప్రేమించి, పెళ్లి చేసుకుంటా అని నమ్మించి, తనకు పెళ్లి అయిన విషయమును దాచి ఆమెను శారీరకంగా వాడుకున్నాడు.తనని పెళ్లి చేసుకోమని అడిగనందుకు మహిళను ఎలా అయిన సరే చంపి వదిలించుకోవాలి అని అనుకోని, నిందితుడు తేదీ. 3-6- 2023 నాడు నదరన్ వెంచర్, నర్కుడ గ్రామము, శంషాబాద్ లో తన కారు టిఎస్ 07- హెచ్ జై -2172 లో మృతురాలయిన అప్సరా ని తీసుకొచ్చి మోహన్ని ఒక కవర్ కప్పి ఊపిరి ఆడకుండా చేసి, తల పై ఒక రాయితో కొట్టి చంపి, మృతదేహాన్ని తన కార్ లో రెండు రోజులు వుంచుకొని, తరువాత మృతదేహాన్ని సరూర్ నగర్ ఎస్ఆర్ఓ ఆఫీసు వెనుక ఒక గుంట తీసి ఎవరికి తెలియకుండా పాతి పెట్టిడు. కేస్ విచారణలో భాగంగా నిందితుడుపై కోర్టులో ఇన్స్పెక్టర్ శ్రీధర్ కుమార్ చార్జ్ షీట్ ఫైల్ చేశారు, ట్రయల్ లో బాధితురాలి తరపున ప్రభుత్వ పి పి రవి కుమార్ వాదించగా వాదనలు విన్న రంగా రెడ్డి జిల్లా న్యాయస్థానము ఆధారాలు అన్ని పరిశీలించి నిందితుడు అయ్యగారి వెంకట సూర్య సాయి కృష్ణ, నే అప్సరా అను మహిళను హత్య చేసినట్లు నిర్ధారించింది, నిందితునికి రంగా రెడ్డి జిల్లా న్యాయమూర్తి వై జయాప్రసాద్, రూ. 10,00,000, పది లక్ష రూపాయలు జరిమానా, జీవితకాలం జైలు శిక్ష విధించారు. కేస్ ట్రయల్ లో సమర్ధవంతముగా విధులు నిర్వహించిన కోర్ట్ డ్యూటి ఆఫీసర్లు, రామిరెడ్డి, ఏఎస్ఐ ఎండి. ఖాజా పాషా, శంషాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని కోర్టు అభినందించింది.

# 18వ వార్డు బయోడైవర్సిటీ పార్క్ బెంగళూరు బృందం పర్యటన



**రాజేంద్రనగర్,మార్చి26(జనంసాక్షి) :** పర్యావరణ పరిరక్షణ, మానవ మనుగడకు మొక్కల పాత్ర ఎంతో కీలకమని సేల్స్ ఫోర్స్ , గ్రీన్ యాత్ర కంపెనీ వారు పేర్కొన్నారు. బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ వార్డు లోని ఎర్రకుంట డెవలప్మెంట్ లో భాగంగా సేల్స్ ఫోర్స్ , గ్రీన్ యాత్ర కంపెనీ వారు బయోడైవర్సిటీ పార్క్ బెంగళూరు కంపెనీ సంబంధించిన బృందంతో కలిసి గ్రీనరీని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈ యాదయ్య స్థానిక మాజీ కార్పొరేటర్ 18వ వార్డు ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్‌లు వారికి స్వాగతం పనికి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి తోనే మానవ జీవన మనుగడ ముడిపడి ఉందని, ఎర్రకుంట డెవలప్మెంట్ లో భాగంగా సుందరీకరణంగా తీర్చిదిద్దుతామని వారు అన్నారు. మొదటి విడతలో గ్రీనరీ డెవలప్మెంట్ రెండో విడతలో లేక్ డెవలప్మెంట్ వర్షం నీటిని కుంటలోకి తరలించే విధంగా డెవలప్మెంట్ చేస్తామని హామీ ఇచ్చారు.కార్పొరేషన్ డిఈ యాదయ్య స్థానిక మాజీ కార్పొరేటర్ 18వ వార్డు ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను 90% వడ్డీ బకాయిల జీవోను అమలు చేయాలి

**రాజేంద్రనగర్, మార్చి26(జనంసాక్షి) :** మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఆస్తి పన్ను -ఆస్తి పన్నులో బకాయిలను క్లియర్ చేయడానికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ జీవను అమలు చేయాలని గతంలో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. దాన కిషోర్ ఆదేశానుసారము అమలు చేయాలని మణికొండ మున్సిపాలిటీ ప్రజలు ట్విట్టర్, ఎక్స్ వేదికగా ప్రసార మాధ్యమాలలో వైరల్ చేస్తున్నారు. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తి పన్ను బకాయిల యొక్క మొత్తాన్ని క్లియర్ చేస్తే, ఆస్తి పన్నుపై 90% పేరుకుపోయిన బకాయి వడ్డీని మాఫీ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. ఈ పథకం అమల్లోకి రావడానికి ముందు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2025 మార్చి వరకు వడ్డీ, పెనాల్టీలతో సహా మొత్తం ఆస్తి పన్ను బకాయిలను చెల్లించిన పన్ను చెల్లింపుదారులకు సంబంధించి, బకాయిలపై 90% వడ్డీ/పెనాల్టీలను భవిష్యత్తు చెల్లింపులతో సర్దుబాటు చేయాలని ఆదేశించిన ప్రకారం అప్డేట్ చేయాలని ఆస్తి పన్ను చెల్లింపులకు కేవలం నాలుగు రోజులు ఉండడంతో ఈ పథకం అప్డేట్ కాకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తో సమానంగా రాష్ట్రంలోని ఇతర పట్టణ స్థానిక సంస్థలకు ఓటిఎస్ పథకాన్ని పొడిగించాలని ప్రభుత్వానికి అనేక అభ్యర్థనలు అందాయని, ఈ పథకాన్ని పొడిగించాలని ప్రభుత్వ ప్రవేశపెట్టిన జీవో ను అధికారులకు ప్రసార మాధ్యమాల ద్వారా వినతులను కోరుతున్నారు.

# జీవో 60 ప్రకారం కనీస వేతనం 26వేలు అమలు చేయాలి



**తాండూరు మార్చి 26(జనంసాక్షి)** జీవో 60 ప్రకారం కనీస వేతనం 26వేలు అమలు చేయాలని సిఐటియు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ యూనియన్ అధ్యక్షుడు కే శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం తాండూర్ మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి కి మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల బతుకులకు ఉద్యోగ భద్రత లేకుండా ప్రభుత్వ జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించకుండా డ్రైవర్స్ ని నియమించకుండా కార్మికులకు డ్రైవర్లకు ఒకే వేతనం ఇస్తున్నందుకు డ్రైవర్స్ శ్రమ దోపిడీకి గురైతున్నారు. కార్మికులని ట్రాక్టర్ ఆటో నడుపుతున్న వారిని డ్రైవర్ గా ప్రభుత్వం వెంటనే గుర్తించాలని డిమాండ్ చేసారు. తాండూరు మున్సిపల్ పట్టణాన్ని పరిశుభ్రత కోసం పనిచేసే మున్సిపల్ కార్మికుల యొక్క బతుకులను ఆగం చేస్తున్నరు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు .మున్సిపల్ కార్మికులపై అధికారుల వేధింపులు అరికట్టాలి ,తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీ లలో కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఎన్ఎంఆర్, ఫిక్స్ డే పే తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో చట్టబద్ధ రాజ్యాంగ పదవులలో ఉన్నవాళ్లు మున్సిపల్ కార్మికుల సేవల గురించి గొప్పలు మాట్లాడుతున్నారు. కానీ మున్సిపల్ కార్మికుల జీవితాల గురించి మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ మల మూత్రాలను సైతం తొలగించి పట్టణాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు వేతనాల పెంపు ఉద్యోగ భద్రత గురించి మాత్రం ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండవ పిఆర్ సి లో కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు కార్మికుల ఆర్థిక సామాజిక గౌరవాన్ని పెంచే విధంగా ఉద్యోగ భద్రత కల్పించి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఇచ్చే వేతనాలు కూడానెల నెల అందే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. వేతనాలు సక్రమంగా అందక ఉద్యోగ భద్రత లేక అనారోగ్యాలతో కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందని అన్నారు. అత్యున్నత న్యాయస్థానాలు సైతం సమాన పనికి సమాన పనికి వేతనం ఇవ్వాలని చెప్పిన ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. ఎనిమిది గంటల పది దినాలు అమలు కాకపోవడం వల్ల కార్మికులు అనారోగ్యాల పాలావుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని రెండవ పిఆర్ సి లో కనీస వేతనం 26,000 గా నిర్ణయించాలని పెండింగ్ లో ఉన్న ఇతర సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ లు వెంటనే ఇవ్వాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల నాయకులు గౌరవ అధ్యక్షుడు కే రాములు వర్కింగ్ ప్రెసిడెంట్ జె నరేష్,ఉపాధ్యక్షులు బి శ్రీనివాస్, వెంకటప్ప,డి లక్ష్మణ్,ఎం వెంకటప్ సహకార్యదర్శిలు పి ప్రకాష్,ప్రధాన కార్యదర్శి డి వెంకటయ్య, కమిటీ సభ్యులుగాడి వీరేశం ఏం ఆశప్ప బి నర్సిములు ఏం అశోక్ కే శంకర్ జె రాములు తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా కమర్షియల్ ప్రాపర్టీలో ప్రార్థనలపై ఫిర్యాదు

**అల్వాల్, 26(జనంసాక్షి):** మచ్చ బొల్లారం సెంట్రల్ బ్యాంకు భవనం పై అంతస్తు వాణిజ్య స్థలంలో అనుమతుల్లేకుండా మత కార్యక్రమాలు నిర్వహించేందుకు యత్నించారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇది రహదారి సమస్యలు, భద్రతా సమస్యలు, అగ్ని ప్రమాదం ఏర్పడే అవకాశాన్ని కలిగించవచ్చని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ, రెవిన్యూ అధికారి, పోలీసులకు ఫిర్యాదు చేయగా, పరిశీలన చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి జే పి ఎస్సీ మోర్చా రాష్ట్ర సామాజిక మాధ్యమాల సమన్వయ కర్త పద్మిని ఆధ్వర్యంలో శ్రీనివాస్, అజిత్ సాయి, నవీన్ చందర్, సుధీర్ యాదవ్, నరేష్, అజిత్, రంజిత్ గౌడ్, గంగాసాగర్, సాయి విశ్వ, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# సాయి సూర్య కాలనీలో రూ. 38 లక్షల వ్యయంతో 340 మీటర్ల కాంక్రీట్ రహదారి నిర్మాణ ప్రారంభం



**అల్వాల్, మార్చి 26(జనంసాక్షి):** మచ్చబొల్లారం సాయి సూర్య కాలనీలో రూ. 38 లక్షల వ్యయంతో 340 మీటర్ల కాంక్రీట్ రహదారి నిర్మాణం ప్రారంభమైంది. జైన్ మందిరం నుండి గోపాల్ నగర్ ప్రధాన రహదారి వరకు, లోపలి చిన్న వీధులతో పాటు ఈ రహదారిని నిర్మిస్తున్నారు. ఈ పనులను స్థానిక కార్పొరేటర్ రాజ్ జేథేందర్ నాథ్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులు: సురేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి ఎ బ్లాక్ అధ్యక్షుడు, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, లడ్డూ, రాజేందర్, నర్సింగ్, నవీన్, వెంకటేష్ గౌడ్, సంతోష్ రెడ్డి, దేవా, సహదేవ్, కొండల్ రెడ్డి, సుందీప్ రెడ్డి, అక్రం, ఇస్సాక్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నర్సింగ్ రావు, సురేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఫైంద్ర, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ భాస్కర్, నాసర్, వినయ్ రెడ్డి, ఎల్లం, రాజ్ రెడ్డి, పవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని కాపాడుకుందాం




**మొయినాబాద్, మార్చి 26(జనం సాక్షి):** ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు అన్ని విధాలుగా కృషి చేసుకుందామని రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రణిత్కుమార్ పేర్కొన్నారు. బుధవారం నాడు క్షేయ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని అజీజ్నగర్ గ్రామంలో ఔషద తయారీ, శాస్త్రంపై ప్రభావం అనే దానిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాట్కో ఫార్మా ఉపాధ్యక్షులు జ్ఞానదేవ్ తో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రణిత్కుమార్ పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్షేయ వ్యాధి దినోత్సవం సందర్భంగా చిలుకూరు బాలాజీ ఫార్మసీ కళాశాలలో ఏర్పాటు చేయడం వారు అభినందించారు. ప్రజలకు అవగాహన ఎంతో అవసరమన్నారు. ఆరోగ్యం పట్ల ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో నిదర్శనమని సూచించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు బాలాజీ కళాశాల చైర్మన్ రమేష్బాబు, కార్యదర్శి మధుసుధన్రెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖర్రావు బారు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు ఎమ్మెల్యే కాలె యాదయ్య



**మొయినాబాద్ జనం సాక్షి మార్చ్ 26 :** పట్టణ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు మండల పరిధిలోని బుధవారం విందులోచేసిన రంజాన్ మాసం ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరైన లిచేవెళ్ల శాసనసభ్యులు “కాలే యాదయ్య”. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరీమా బేగం మై బాయ్ షాబాద్ దర్శన్ నారాయణపూర మహేందర్ మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ రాజేష్ గౌడ్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు .



## పాల రైతులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**తలకొండపల్లి మండల భారస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి**

**తలకొండపల్లి మార్చి 26(జనంసాక్షి):** పాడి రైతులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని గట్టు ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,మండల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం గట్టు ఇప్పలపల్లి పాడి రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విజయ డైరీ సరైన రీతిలో స్పందించి పాడి రైతులకు చెల్లించాల్సిన,4 పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పాల బిల్లులు సకాలంలో రాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న పాల బిల్లులను చెల్లించాలని అన్నారు.లేదంటే పాల బిల్లులు సకాలములో చెల్లించని యెడల మండల వ్యాప్తంగా పాడి రైతులతో కలిసి ధర్నా చేపడతామని హెచ్చరించారు.ఇకనైనా ప్రభుత్వం చొరవ తీసుకొని పాల బిల్లులను చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏదుల రాజు,ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య,నాయకులు మండల కృష్ణయ్య,అశోక్ గౌడ్,పాడి రైతులు కొండల్,జీవా, లక్ష్మీపతి,విజేందర్, మల్లేష్,వెంకటయ్య,హరికృష్ణ,రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## యువత బెట్టింగ్ వ్యసనానికి గురి కాకూడదు

**బీజేపీ మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి**



**చేవెళ్ల, మార్చి 26 (జనంసాక్షి)** యువత బెట్టింగ్ వేసనానికి గురి కాకూడదని చేవెళ్ల బీజేపీ మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి అన్నారు. యువత బెట్టింగ్ వ్యసనానికి గురవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే లోన్ యాప్ ల కారణంగా ఎంతో మంది యువత అప్పుల పాలయ్యారు. అప్పుల కారణంగా ఇటీవల యువత ఆత్మహత్యలకు పాల్పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. క్రికెట్ బెట్టింగ్ జోలికి యువత వెళ్లొద్దు. నేరుగా గాని, ఆన్లైన్లో కానీ బెట్టింగ్ కు పాల్పడడం ప్రభుత్వం నిషేధించింది. బెట్టింగ్ కు పాల్పడుతున్నట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయి. ఈ విషయాలను పరిగణలోకి తీసుకొని యువత అప్రమత్తంగా ఉండాలి. బెట్టింగ్ వ్యసనానికి లోనై జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ప్రవర్తన ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. వ్యసనాలకు లోనైతే వెంటనే అప్రమత్తమై వాటికి దూరం చేయాలని సూచించారు.

## ఎస్బిఐ బ్యాంకులో సరైన సిబ్బందిని పెంచాలి



**బొంరాస్ పేట,మార్చి 26 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో సరైన సిబ్బందిని నియమించాలని గత మూడు నెలల క్రితం మూడు రోజుల బ్యాంకు ముందు నిరాహార దీక్షలు చేయడం జరిగిందని ప్రజాసంఘాల నాయకులు అన్నారు.బుధవారం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య విలేకరులతో మాట్లాడుతూ బ్యాంకులో రెండు క్యాష్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఈకేవైసీ,కేవైసీ, యూకేవైసీ ఆధార్ లింకు బ్యాంకు బ్యాలెన్స్ ఇన్ని సమస్యలను చేసుకోవాలంటే ఒకే ఉద్యోగస్తుల్ని కేటాయించి ఇన్ని పనులు చేయడంలో ఖాతాదారులకు రోజుల తరబడి పనులు సకాలంలో కాక బ్యాంకు చుట్టూ తిరుగుతున్నారన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్యాంకులో సిబ్బందిని పెంచి రైతులు, ఖాతాదారుల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో దళిత ప్రజాసంఘాలు నాయకులు నర్సింలు,వెంకటయ్య, చిన్నయ్య,మల్లప్ప,రాములు తదితరులు ఉన్నారు.

# బీసీల హక్కుల పోరాట యోధుడిపై విమర్శలు సరికాదు

**బీసీలు అన్ని రంగాలలో వెనుకబాటు గురయ్యారు**

**రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారు**

**బీసీ రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించి ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలి**

**తలకొండపల్లి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్**



**తలకొండపల్లి మార్చి 26(జనంసాక్షి):** బీసీల హక్కుల సాధనే లక్ష్యంగా చేసుకుని ఎన్నో చారిత్రాత్మకమైన ఉద్యమాలను చేపట్టి బీసీలకు రావాల్సిన హక్కులను సాధించి పెట్టిన యోధుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేయడం జాజుల శ్రీనివాస్ గౌడ్,కు తగదని తలకొండపల్లి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్ హెచ్చరించారు.బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్,ప్రకటించిన విధంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లను వెంటనే చట్టబద్ధత కల్పించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.కేంద్ర ప్రభుత్వం మీద నెట్టివేయాలని చూస్తే సరైన పద్ధతి కాదని చట్టం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు.వెంటనే రిజర్వేషన్లు పెంచే బిల్లుకు జీవో తీసి గవర్నర్,కు పంపాలని తెలిపారు.గవర్నర్ అమోదం పొందిన వెంటనే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తలలా కాకుండా కేవలం రాజకీయాల కోసం,బీసీలను మళ్ళీ మోసం చేయాలని కుటిల ప్రయత్నాలను మానుకోవాలని తెలిపారు.నిజంగా చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్లో బీసీలకు 20వేల కోట్ల రూపాయలు కేటాయించకుండా కేవలం 11 వేల కోట్లు మాత్రమే ఎందుకు కేటాయించారని సూటిగా ప్రశ్నించారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే బీసీ బందు ప్రకటించి నిరుద్యోగ బిసి యువతకు 25 లక్షల రుణ సహాయం సబ్సిడీ కింద మంజూరు చేయాలని కోరారు.అంతకుముందు మండల ప్రచార కార్యదర్శి గోదా నరసింహ గౌడ్,ప్రచార కార్యదర్శి రావిచెడు స్వామి గౌడ్,సోషల్ మీడియా ఇంచార్జ్ కాగుల కుమార్ యాదవ్,లు మాట్లాడుతూ 50 సంవత్సరాల బీసీల పోరాట యోధుడు ఆర్ కృష్ణయ్య గారి మీద కొంతమంది పగటి వేషాగాళ్లు ఆయన వద్ద రాజకీయ ఓనమాలు నేర్చుకొని ఆయననే విమర్శించే పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.ఆర్ కృష్ణయ్య గత అనేక సంవత్సరాల పోరాట ఫలితంగా బీసీల కోసం రెండు వేలకు పైచిలుక జీవోలు సాధించారని,1500 గురుకుల పాఠశాలలు తీసుకువచ్చారని,6000 సంక్షేమ హాస్టల్ మంజూరు చేపించారని,స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారని,తద్వారా 30 నుంచి 40 లక్షల మంది విద్యార్థులు నేడు ఉచితంగా విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఆర్ కృష్ణయ్య పోరాటాల ఫలితంగా ఎంతో మంది బీసీలు ఐఏఎస్ ఐపీఎస్ ఐఎఫ్ఎస్ ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు.విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లు,స్కాలర్షిప్లు,మెస్ బకాయిలు విడుదల చేయాలని నిరంతరం కొట్లాడుతూ..ఎన్నో విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి ఆర్ కృష్ణయ్య అని నాయకులు తెలిపారు.అలాంటి వ్యక్తి మీద జాజుల శ్రీనివాస్ గౌడ్ విమర్శలు చేసే ముందు ఒకటికి పది సార్లు ఆలోచించాలి లేకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తమ మంత్రి వర్గంలో బీసీలకు సమచిత ప్రాధాన్యత కల్పించాలని,ప్రభుత్వం ఏర్పాటు చేసే కార్పొరేషన్లలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం చైర్మన్ పోస్టులు ఇవ్వాలని,అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్లో బీసీల జనాభా దామాషా ప్రకారం 11వేల కోట్ల బడ్జెట్,ను 50వేల కోట్ల రూపాయలకు పెంచి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గోద నరసింహ గౌడ్,ప్రచార కార్యదర్శి రావిచేడు స్వామి గౌడ్,సోషల్ మీడియా ఇన్చార్జ్ కాగుల కుమార్ యాదవ్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ శేఖర్,తెలంగాణ ఉద్యమకారుడు నూకం వెంకటయ్య,ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పాండు,బీసీల సంఘం నాయకుడు కేసుబ్రహ్మణ్యం,బీసీ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం సందర్భంగా దావత్ - ఏ - ఇఫ్తార్



## పాల్గొన్న పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, మార్చి 26 (జనంసాక్షి) :** రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షను కొనసాగించడంతోపాటు ఉపవాస విరమణలో భాగంగా ఇఫ్తార్ విందులను నిర్వహించడం ఆనవాయితీ అని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు చందానగర్ డివిజన్ పరిధి వేముకుంటలో మైనార్టీ విభాగం సీనియర్ నాయకులు అక్బర్ ఖాన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన దావత్-ఏ-ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి మంగళవారం రాత్రి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, ఈ సందర్భంగా నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలలో సామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని పిఎసి చైర్మన్ అరికపూడి ఆకాంక్షించారు. రంజాన్ మాస సందర్భంగా నిర్వహించే ఇఫ్తార్ విందులలో తెలంగాణ రాష్ట్రంలో హిందూ ముస్లింలు మతభేదం లేకుండా పాల్గొంటుండడం, సంతోషకర వాతావరణంలో ఇఫ్తార్ విందులను నిర్వహిస్తుండడం మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా భావించవచ్చని గాంధీ తెలియజేశారు. ముస్లిం మత సాంప్రదాయం ప్రకారం అనాదిగా రంజాన్ మాసం చాలా పవిత్రమైందని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో మత సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసాన్ని, పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం చాలా అభినదించదగ్గ విషయమని అన్నారు. ఇందులో భాగంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని రాష్ట్ర పిఎసి చైర్మన్ గాంధీ ఆశాభావం వ్యక్తంచేశారు. రంజాన్ మాసం ఉపవాసంతో మంచితనం, సంస్కారం అలవడుతుందని...మతసామరస్యానికి గొప్ప ప్రతీకయని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసి ఉండాలని, తద్వారా దేశ రాష్ట్ర ప్రగతిలో అందరూ పాలుపంచుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో ముస్లింల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, మానిఫెస్టోలో జోడించని అభివృద్ధి కార్యక్రమాలనుకూడా ముఖ్యమంత్రి కాంక్షించి సాక్షాత్కరింప జేయడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని అరికపూడి గుర్తు చేశారు. రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ముస్లిం సోదరులు ప్రార్థనలు చేస్తారని, ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు, మహిళా సోదరీమణులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రావులపల్లిలో సీసీ కెమెరాలను ప్రారంభించిన సిఐ భూపాల్ శ్రీధర్



**చేవెళ్ల, మార్చి 26 (జనంసాక్షి)** రావులపల్లి గ్రామంలో గత రెండు సంవత్సరాల నుంచి సి సి కెమెరాలు పని చేయడం లేదు. చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ భూపాల్, ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి సిసి కెమెరాలు బాగు చేయించాలి అని చెప్పిన వెంటనే రావులపల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ మరమ్మతులకు అయ్యే సామగ్రిని మొత్తం తెప్పించి సి సి కెమరాలు బాగు చేయించడం జరిగింది. రావులపల్లి గ్రామ పంచాయతి కార్యాలయంలో సిసి కెమెరాలను సిఐ భూపాల్ శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడద దని సూచించారు. 18 సం. నిండిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా తీసుకోవాలి అని అన్నారు. వాహనాల యజమానులు తప్పకుండా ఇన్సురెన్స్ చేపించుకోవాలి అని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నాగి రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్ మాజీ వార్డ్ సభ్యులు కావలి సత్యనారాయణ, చందనెల్లి అశోక్, చాకలి జంగయ్య, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐడీఎల్ లేక్ 5కే, 10కే రన్‌ను ప్రకటించిన అశోక వన్ మాల్




**ఖైరతాబాద్, మార్చి 26 (జనం సాక్షి) :** అశోకా డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ వెంచర్ అయి న అశోకా వన్ మాల్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూ స్తున్న ఐడిఎల్ కి ఆతిథ్యం ఇవ్వనున్నట్లు అశోకా డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరె క్టర్ ఎన్.జైదీప్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన లో పే ర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ లేక్ 5కే, 10కే రన్ మార్చి 29న ఉదయం 5 గంటలకు. ఫిట్‌నెస్ ఔత్సాహికులు, అనుభవజ్ఞులైన రన్నర్లు, మొదటి సారి పాల్గొనేవారిని ఒకచోట చేర్చడానికి రూపొం దించబడిన ఈ ఈవెంట్ హైదరాబాద్‌లో చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడం, పరుగు సంస్కృతిని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. రన్‌లో భాగంగా, అశోకా వన్ మాల్ మహిళల ఆరోగ్య అవగాహన సెషన్‌ను నిర్వహించింది, ఇందులో అంకితమైన మారథాన్ రన్నర్, అర్ధ సమర్థ కన్స ల్టెన్సీ ఎల్.ఎల్.పి సహ వ్యవస్థాపకురాలు ప్రియాం క సజ్జా, హైదరాబాద్‌లోని ప్రఖ్యాత పీడియాట్రిక్ న్యూరో సర్జన్ డాక్టర్ విశాఖ ఉన్నారు. సెషన్ ఓర్పు శిక్షణ, మొత్తం శ్రేయస్సును నొక్కి చెప్పింది. ప్రి యాంక రన్నింగ్, స్ట్రెంగ్త్ ట్రైనింగ్ తన ఆరోగ్యాన్ని ఎలా మార్చివేసిందో పంచుకుంది. అయితే డాక్టర్ విశాఖ తన ఫిట్‌నెస్‌పై ఉన్న మక్కువతో డిమాం డ్‌తో కూడిన వైద్య వృత్తిని బ్యాలెన్స్ చేయడంలో ఉన్న సవాళ్లు, రివార్డ్‌లను ప్రతిబింబించింది. ఇది 2023లో హైదరాబాద్ రన్నర్స్ కౌచ్ టు 5కే ప్రోగ్రా మ్ ద్వారా ప్రారంభమైంది.

# బోమ్మగాని ధర్మ బిక్షానికి ఘన నివాళులు



**హయత్ నగర్, మార్చి 25 (జనం సాక్షి) :** హయత్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ బోమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి అధ్యక్షత వహించగా సీపీఐ ఎల్బీ నగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, సహాయ కార్యదర్శి బాతరాజు నర్సింహ లు ముఖ్య అతిథులుగా హాజరై, కామ్రేడ్ ధర్మ బిక్షం చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "దున్నేవాడికే భూమి %-% గీసే వాడికే చెట్టు" అనే నినాదంతో గీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన ధర్మ బిక్షం ప్రజల హక్కుల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు అని ప్రశంసించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, భవిష్యత్ తరాలకు ఆయన ఆచరణ మార్గదర్శకమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఎల్బీ నగర్ నియోజకవర్గ కార్యదర్శి రమావత్ శక్రు నాయక్, బీకేసీ మండల కార్యనిర్వాహణ అధ్యక్షుడు మందుల కృష్ణ, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు అలివేణి, శివజ్యోతి, సరిత, సౌజన్య, రాములు, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ఉపవాసాలు దీక్షలు ఉండడం దైవ కృపతో సమానం



**మోమిన్ పేట మార్చ్ 26 (జనం సాక్షి.) :** రంజాన్ మాసంలో ఉపవాసాలు దీక్షలు ఉండడం ముస్లిం సోదరుల ఆనవాయితీగా వస్తున్న ఆచారం ఉపవాస దీక్షలు ప్రతి ముస్లిం పాటించాలని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు డి వెంకట్ పేర్కొన్నారు బుధవారం మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాల కచ్చితంగా రంజాన్ ఉపవాస దీక్షలు ప్రతి ఒక్క ముస్లిం సోదరులు పాటించాలని సూచించారు రంజాన్ మాసంలోనే కురాన్ అవతరించడం జరిగిందని ఆమె తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో కూడా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు , మహబూబ్ అలీ ఖలేద్ మాజీ ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ శ్రీ బాలాజీ స్వామి ఆలయం హుండీ లెక్కింపు రూ. 1,25,617 ఆదాయం



**అల్వాల్, మార్చి 26(జనంసాక్షి):** అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము హుండీలను తెలంగాణ దేవాదాయ శాఖ పర్యవేక్షణాధికారి శ్రీ కే. మోహన్ రెడ్డి సమక్షంలో లెక్కింపు చేయగా, 54 రోజులకు గాను రూ. 1,25,617/- ఆదాయం వచ్చినట్లు నిర్ధారణైంది. ఈ లెక్కింపులో ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజా సంజయ్ గోపాల్ సయించేర్, కార్యనిర్వాహణాధికారి వీరేశం, అల్వాల్ జే ఏ సి నాయకులు పి. సురేందర్ రెడ్డి, భక్తులు బి.వి. రాంచందర్ రావు, బి.ఎన్. శివరామ కృష్ణ, నాగేష్, శ్రీవాణి, చంద్రమణి, నిర్మలా రెడ్డి, కవిత, రోజా, హేమావతి, రవిచంద్ర, యశ్వంత్, మోహన్ రావు, శివరాణి, విజయ భారతి, శిరీష, పద్మావతి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్వాల్ డంపింగ్ యార్డ్ నిరసనపై అధికారులు సమీక్ష



**అల్వాల్, మార్చి 26(జనంసాక్షి):** అల్వాల్ డంపింగ్ యార్డ్‌లో కొనసాగుతున్న నిరసన దీక్షలను హైడ్రా ఇన్స్పెక్టర్ ఆదిత్య గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా, అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, హైడ్రా తహసిల్దార్ హేమమాలిని, అల్వాల్ డిప్యూటీ తహసిల్దార్, అల్వాల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లతో కలిసి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఇన్‌స్పెక్టర్ ఆదిత్య గౌడ్ మాట్లాడుతూ, పై అధికారులతో చర్చించి సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిందూ స్మశాన వాటికకు కేటాయించిన భూమిని సంబంధిత వారికి దక్కేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 30 కాలనీలా జేఏసీ నాయకులు సుధాకర్ పడాల, ఉదయ్ ప్రకాష్, కవిత, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, డోలి రమేష్, అనిల్, కిషోర్ గౌడ్, పరమేష్, పవన్, చరణ్ గిరి తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాలలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

## ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ సుధీర్



**మర్పల్లి మార్చి 26 (జనంసాక్షి)** గ్రామాలలో తాగునీటి నీటి సమస్యలు లేకుండా చూడాలని జిల్లా పరిషత్ సీఈవో, ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ సుధీర్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామాలలో ఇంటి పన్నును 100% పూర్తి చేయాలని, నర్సరీలలో 100% జర్మినేషన్ వచ్చేలా మొక్కలు పూర్తిస్థాయిలో ప్రతి జిపి కి 10,000 మొక్కలు మొలిచే లా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని, ఉపాధి హామీ పని అడిగిన ప్రతి కూలీలందరికీ పనులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో రాజ మల్లయ్య, విట్టల్ రావు, ఎంపీఓ లక్ష్మీకాంత్, అంజిరెడ్డి, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు

## నవోదయ ఫలితాల్లో మెరిసిన యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు

- నవోదయ విద్యాలయ ఫలితాల్లో 14 మందికి సీట్లు
- ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ బాలరాజ్
- యూనివర్సల్ కోచింగ్ సెంటర్‌కు వెల్లువెత్తుతున్న అభినందనలు



ఇబ్రహీంపట్నం, మార్చి 26 ( జనం సాక్షి) : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నవోదయ విద్యాలయ ఫలితాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నవోదయ విద్యాలయ విడుదల చేసిన ఫలితాల్లో యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో కోచింగ్ పొందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ బాలరాజ్ తెలిపారు. మొత్తం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నుంచి 14 మంది విద్యార్థులు నవోదయ విద్యాలయాల ఉచిత విద్యకు ఎంపికయ్యారని తెలిపారు. యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ను కోచింగ్ పొందిన ఎం.అక్షర, మైతిలి, శ్రీలక్ష్మిప్రియ, లాస్య, తేజశ్రీ, యష్విత, సాయిప్రణవి, కె.అక్షర, రోహన్ కుమార్, శ్రీకర్, సాయిచరణ్, అశ్విన్, అనిరుద్, కుషాల్ కుమార్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారు. నవోదయ విద్యాలయ ఫలితాల విడుదల అనంతరం బుధవారం ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో సీట్లు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ ఎ బాలరాజ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వీరంతా కార్పొరేట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులతో పోటీపడి మరీ సీట్లు సాధించారని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ పేర్కొన్నారు. అధ్యాపకులు అందించిన బోధనే తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులకు మెరుగైన ఫలితాలను తెచ్చిపెట్టిందని చెప్పారు. తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబడటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.కార్పొరేట్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా నాణ్యమైన విద్యను తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నుంచి అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని చెప్పారు. ఇబ్రహీంపట్నంలో గత 6 సంవత్సరాల నుండి తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ అద్భుత రీతిలో విద్యార్థులను విజయకేతనం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఒక చక్కటి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో తక్కువ ఫీజుతో నవోదయ కోచింగ్ ను ఇస్తున్నట్లు వివరించారు. ప్రతి సంవత్సరం అత్యధిక సీట్లతో తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ముందంజలో దూసుకెళ్తుందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. చిన్నపిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే విధంగా విద్యాబోధన కొనసాగుతుందని ఆయన వివరించారు. విద్యార్థులు మరింతగా కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నవోదయ విద్యాలయ ఫలితాల్లో సీట్లు సాధించిన 14 మంది విద్యార్థులను ఆయన అభినందించారు.

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా పేద విద్యార్థులను అన్ని విధాలా తీర్చిదిద్దుతున్నట్లు డైరెక్టర్ ఎ.బాలరాజ్ తెలిపారు. సీట్లు సాధించిన చిన్నపిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధం గా ఈ సంవత్సరం నవోదయ, సైనిక్ తరగతులు జూన్ మొదటి వారం నుండి ప్రారంభవుతాయని తెలిపారు. వివరాలకు 6302224279, 8885481117 సంపాదించాలని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనంజయ్, విష్ణు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్‌ను కలిసిన ఇండియన్ పోలో ప్రతి నిధుల బృందం

**హైదరాబాద్ సిటీ, మార్చి 26(జనంసాక్షి):** జిహెచ్ఎంసి తో అమెరికా దేశానికి చెందిన ఇండియన్ పోలో స్టేట్ తో 2010 సిస్టర్ సిటీ ఒప్పందం చేసుకున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ఆ చెందిన ప్రతినిధి బృందం హైదరాబాద్ వచ్చిన సందర్భంగా బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ ను కలిసారు. సిస్టర్ సిటీ ఒప్పందంలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇండియన్ పోలో ప్రతి నిధులు మేయర్ కు వివరించారు.ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ పరిధిని పెంచి గ్లోబల్ సిటీ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అంతే కాకుండా హైదరాబాద్ చుట్టూ మరొక ట్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఉత్తరం వైపు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ప్రజా పాలన రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి లో మౌలిక సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణకు రూ.7032 కోట్లతో రోడ్డు వెడల్పు, ఫ్లై ఓవర్ల నిర్మాణాలు చేపట్టి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు ఇట్టి పనులు పూర్తయితే గ్లోబల్ సిటీ అభివృద్ధి చెందుతుందని చెప్పారు.




నగరంలో పాఠశాల విద్యా అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ప్రతినిధులను మేయర్ కోరగా సానుకూలంగా స్పందించి అభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తామని వారు మేయర్ కు వివరించారు. ఇండియానా పోలీస్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియాగో మోరల్స్, చింతా ల రాజు, చీఫ్ అడ్వైసర్ ఆఫ్ గ్రోత్ అండ్ స్ట్రాటజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం రాష్ట్ర పర్యటనకు మేయర్ ను ఆహ్వానించారు.

### కమ్యూనిస్టు సిద్ధాంత ఆచరణీయుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం

**కాప్రా, మార్చి 26 (జనంసాక్షి)** గొప్ప కమ్యూనిస్టు సిద్ధాంత ఆచరణీయుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం అని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి యెస్. బోస్ అన్నారు. బొమ్మగాని ధర్మభిక్షం




14వ వర్ధంతి, సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి యెస్. బోస్ మాట్లాడుతూ 'దున్నేవాడికే భూమి' తోపాటు 'గీసే వానికే చెట్టు' నినాదమిచ్చి గీత కార్మికుల సంక్షేమానికి కృషిచేసిన మహనీయులు ధర్మ బిక్షం అన్నారు. ప్రజల మనిషి, స్వాతంత్ర్య సమరయోధులు, గొప్ప కమ్యూనిస్టు నాయకులు, తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులు, అహర్నిశలు తన చివరి శ్వాస వరకు ప్రజల అభ్యున్నతి కోసం నిర్విరామంగా కృషి చేసి, భవిష్యత్ తరాలకు గొప్ప మార్గదర్శిగా నిలిచిన మహనీయులు క్రామేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ.దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, సీపీఐ నియోజకవర్గ నేతలు నారా నర్సింహా, లక్ష్మణ్, మురహరి, రాములు తదితరులు పాల్గొన్నారు

### డోర్నకల్ ఎమ్మెల్యే రామ్ చంద్రు నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలి

**ఓయూ మార్చి 26 (జనం సాక్షి):** డోర్నకల్ ఎమ్మెల్యే రామ్ చంద్రు నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు. ఓయూ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సురేష్ నాయక్ మాట్లాడుతూ. రాబోవు మంత్రివర్గ విస్తరణలో బంజారా బిడ్డలకు అవకాశం ఇవ్వాలని కోరారు. గత ఎన్నికల్లో బంజారాలు వన్ సైడ్ గా కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేసి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు.

## తాండూరు రోడ్ల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావన

**రహదారుల నిర్మాణం త్వరగా పూర్తి చేయించండి :ఎమ్మెల్యే బుయ్యని మనోహార్ రెడ్డి.**

**తాండూరు మార్చి 26(జనంసాక్షి) :** తాండూరు రోడ్ల సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రస్తావించారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు రోడ్ల సమస్యలపై మాట్లాడుతూ తాండూరులో గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో మంజూరైన బైపాస్ రోడ్డు ఇంకా పూర్తి కాలేదని సభాపతి దృష్టికి తీసుకోచ్చారు. ఎడు సంవత్సరాలుగా పనులు నత్తనడక సాగుతున్నాయని వివరించారు. మహబూబ్ నగర్ నుంచి తాండూరు మీదుగా చించొల్లి వరకు చేపడుతున్న రోడ్డు పరిస్థితి కూడా అదే పరిస్థితిలో ఉందన్నారు. వీటితో పాటు వికారాబాద్ నుంచి తాండూరు, తాండూరు నుంచి జహీరాబాద్ మీదుగా నిర్మిస్తున్న మరో జాతీయ రోడ్డు పనులను కూడా వేగవంతం చేయించేలా చూడాలని కోరారు.తాండూరు రోడ్లతో పాటు జాతీయ రహదారులకు రాజయోగం కల్పించేలా చూడాలని కోరారు. ఈ సమస్యలపై ఆర్అండ్‌బి రోడ్ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

### అభివృద్ధి పనులు పూర్తి చేయాలని డిసికి కార్పొరేటర్ వినతి

**మల్కాజిగిరి,మార్చి26(జనంసాక్షి) :** పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆనంద్ భాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ బుధ వారం కాలనీవాసులతో కలిసి మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ, ఉప్పరగూడలోని పిట్టల బస్తీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ఆగిపోవడం జరిగిందనీ వెంటనే ప్రారంభించాలని డివిజన్ లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్, కాలనీవాసులు నరేష్, జ్ఞానేశ్వర్, రవీందర్, రవి రాజ్, రాజేందర్, సతీష్, సుమన్, ప్రేమ్, యుగేష్, రాజేష్, చిన్నా, లఖన్, విక్రమ్, రాజా, అవినాష్, తదితరులు పాల్గొన్నారు

## సృజనాత్మకతకు "ప్రారంభ్ 2కె25"

**హైదరాబాద్ (జనంసాక్షి) :** అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్, సికింద్రాబాద్ (డిగ్రీ విభాగం) మార్చి 26న జరిగిన "ప్రారంభ్ 2కె25" ఈ సంవత్సరం ఒక ప్రత్యేక ప్రదేశాన్ని సంపాదించింది. హైదరాబాద్, పరిసర ప్రాంతాల నుండ 35 కి పైగా కళాశాలల నుండి సుమా 800 మంది విద్యార్థులు తమ



అద్భుత ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుక విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా రూపొందించబడింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్, డాక్టర్ శ్రీకాంత లహరి సాగి నాయకత్వం వహించి, విద్యార్థులలో నూతన ఆత్మవిశ్వాసాన్ని నింపారు. గౌరవనీయ అతిథిగా విచ్చేసిన డాక్టర్ లతా చంద్ర తమ ప్రేరణాత్మక సందేశంతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ వేడుకలో సృజనాత్మకతను, ఆరోగ్యకరమైన పోటీని, సహకార భావాన్ని పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యంగా ఉంది. పోటీలలో విజేతలకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు, నగదు బహుమతులు అందజేస్తూ వారి కృషిని గౌరవించారు. ప్రారంభ్ 2కె25 వేడుక విద్యార్థులకు స్మరణీయ అనుభవంగా, ఒక అభివృద్ధి దారిగా నిలిచింది. ఈ గొప్ప వేడుకను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు, అధ్యాపకులకు, పాల్గొన్న ప్రతి విద్యార్థికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

### చిప్తిలింగం ఆశ్రమంలో పేద విద్యార్థులకు నోట్ బుక్కుల పంపిణీ

**మర్పల్లి మార్చి 26 (జనంసాక్షి)** మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల గ్రామంలో ఈ శుక్రవారం చిప్తిలింగం ఆశ్రమం నందు 100 పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయనున్నారని ఆశ్రమమా కమిటీ సభ్యులు బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సద్గురు



సుందర పరమాత్మ క్వాజా ఖ్వాజా పియా బోరబండ షరీఫ్ అప్ప గారి 15వ ఉర్దూ ఉత్సవాల సందర్భంగా కల్పదృమ ట్రస్ట్ బోరబండ, హెల్పింగ్ హాండ్స్ బిహెచ్ఇఎల్ వారి సహకారంతో పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

**ఉప్పల్ మార్చి 26 ( జనం సాక్షి):** మందుముల పరమేశ్వర్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి గారు అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్



కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.